క్లుప్తంగా

సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి

ఆసిఫాబాద్అర్బన్: నేడు జిల్లా పద్మశాలీ సేవా సంఘంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉదయం 11గంటలకు జిల్లా కేంద్రంలోని శివ భక్త మార్కండేయ స్వామి ఆలయం ఆవర ణలో ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి బం డి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన పద్మశాలీలు అర్హులని, సభ్యత్వం తీసుకున్న వారు రాష్ట్ర పద్మశాలీ సంఘం అధ్యక్ష ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం ఉంటుందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పద్మశాలీ సభ్యులు పాల్గొని ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.

వీవోఏల డిమాండ్లు నెరవేర్చాలి

కౌటాల: వీవోఏల డిమాండ్లు నెరవేర్చాలని వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు వెంక టేశ్ అన్నారు. ఐకేపీ వీవోఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యా లయం ఎదుట వారు చేపట్టిన నిరవధిక సమ్మె 40వరోజు శుక్రవారం కొనసాగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వీవోఏలు కొం డయ్య, దత్తు, భీంరావ్, శంకర్, శ్యాంరావ్, మహేశ్వరి, ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్పేట్లో..

పెంచికల్పేట్: ఐకేపీలో పనిచేస్తున్న వీవోఏల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకుడు వెలిశాల కృష్ణమాచారి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సెర్ప్ కార్యాల యంలో ధర్నా చేస్తున్న వీవోఏలకు సంఘీ భావంగా ఆయన ధర్నాలో పాల్గొన్నారు.

కౌటాలలో ఎమ్మెల్యే పర్యటన

కౌటాల: మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పర్యటించారు. కౌటాలలో నూతనంగా నిర్మించిన విశల్ మెడిక్యూర్ ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించారు. కౌటాల -తలోడి రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయా లని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించగా ఆర్అండ్బీ డీఈతో ఫోన్లో మాట్లాడారు. అనంతరం మండలంలోని తాటిపల్లి మాజీ ఎంపీటీసీ ఆనంద్రావ్ తండ్రి ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. కార్యక్రమాల్లో కాగజ్నగర్ డీఎస్పీ కరు ణాకర్, డీసీఎంఎస్ వైస్చైర్మన్ కుమురం మాం తయ్య, ఎంపీపీ విశ్వనాథ్, సర్పంచులు, ఎంపీ టీసీలు నాయకులు పాల్గొన్నారు.

రైతుల సంతకాలు తప్పనిసరి



విత్తన ప్యాకెట్లు పరిశీలిస్తున్న గోపికాంత్

కెరమెరి: పత్తి విత్తనాలు తీసుకున్న తర్వాత రైతులకు ఇచ్చే రశీదు బిల్బుక్పై రైతుల సంత కాలు తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్. గోపికాంత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాలను సందర్శించారు. ఆయా దు కాణాల్లో ఉన్న స్టాక్ను పరిశీలించారు. ప్రభు త్వం కేటాయించిన ధరలకే విత్తనాలు విక్ర యించాలని సూచించారు. అధిక ధరలకు విక్ర యిస్తున్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు.

కొనసాగుతున్న వాలీబాల్ పోటీలు



వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

దహెగాం: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కాగజ్నగర్ రూరల్ పోలీస్స్టేషన్ పరిధిలోని గ్రామాల క్రీడాకారులకు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలు శుక్రవారం కొనసాగాయి. పలు జట్లకు పోటీ లు నిర్వహించినట్లు సీఐ నాగరాజ్ తెలిపారు. దూరప్రాంతాల నుంచి వస్తున్న క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు. రాత్రిపూట కూడా పోటీలు నిర్వహిస్తున్నందున లైటింగ్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్సై సనత్కుమార్ పాల్గొన్నారు.

పుస్తక రచయితకు అవార్డు ప్రదానం

కాగజ్నగర్టౌన్: 2023వ సంవత్సరానికి తెలంగాణ సారస్వత పరిషత్తు ఎంపిక చేసిన ఉత్తమ పద్యకావ్యం శ్రీ వరదాభ్యుదయం పుస్తకం రచయిత పట్టణానికి చెందిన కవి పి.కి షన్శర్మకు పరిషత్తు శుక్రవారం ఉత్తమ రచ యిత అవార్డు ప్రదానం చేసింది. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు.

‘ఉపాధి’లో సౌకర్యాలు నిల్

- ఎండలోనే పని చేస్తున్న కూలీలు
- తాగునీటికి, ఎండకు తిప్పలు
- పట్టించుకోని అధికారులు



ఎండలో పని చేస్తున్న కూలీలు

ఆసిఫాబాద్రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉపాధిహామీ లక్ష్యం నీరుగారుతోంది. కూలీలకు కనీసం వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. నానాటికీ పెరుగు తున్న ఎండలతో ఉపాధి కూలీలు ఉక్కిరిబిక్కిరవుతు న్నారు. వారు పనిచేసే ప్రదేశాల్లో అధికారులు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇబ్బంది పడుతు న్నారు. నిలువ నీడలేక చెట్ల కిందే సేద తీరాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని చోట్ల ఊరికి దూరంగా పనులు కొనసాగుతుండడం తో 5 నుంచి 10 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటో, ట్రాక్ట ర్లపై పనులకు వెళ్తే రోజుకు రూ.30 నుంచి రూ.50 ఖర్చవుతుందని వాపోతున్నారు.

కనీస సౌకర్యాలు కరువు..

జిల్లాలో 335 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 91వేల జాబ్కార్డులు ఉండగా, 1.68 లక్షల మంది ఉపాధిహామీ కూలీలు ఉన్నారు. వేసవిలో ఎలాంటి పనులు లేక చాలామంది ఉపాధిహామీ పనులపై ఆధారపడుతున్నారు. దీంతో గ్రామాల్లో హాజరు శాతం ఎక్కువగా నమోదవుతోంది. కాగా 2017 వర కు ఉపాధిహామీ కూలీలకు పలుగు, పారలు, తట్టలు ఇచ్చారు. అనంతరం వాటి సరఫరా ఆగిపోయింది. టెంట్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం తో సేదతీరడానికి సమీపంలోని చెట్ల వద్దకు పరుగు లు తీస్తున్నారు.

సహాయకులు లేక ఇక్కట్లు..

కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీల్లో క్షేత్ర సహాయకులు లేకపోవడంతో కూలీలకు ఇబ్బంది లు తప్పడం లేదు. సీనియర్ మేటీలే పనులు చూసు కుంటున్నారు. దీంతో ఆయా పంచాయతీల్లో ఉపా ధిహామీ పనులు సరిగా సాగడం లేదు. కొన్నిచోట్ల పాత పంచాయతీల్లో పనిచేసే క్షేత్ర సహాయకులకు అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఉమ్మడి కు టుంబాలు ఉన్న కూలీలు ఆధార్ లింక్ కాకపోవడం తో పనులు చేయలేక పోతున్నారు. పాత జీపీల నుం చి కొత్త జీపీలకు మారిన గ్రామాల్లోని కూలీల పేర్లు సాఫ్ట్వేర్లో రెండు జీపీల్లో ఉండడంతో ఆధార్ అను సంధానం కావడం లేదు. ప్రస్తుతం వచ్చిన నూతన ఎన్ఐసీ సాఫ్ట్వేర్తో ఇబ్బందులు తప్పడం లేదు.

నీటి సౌకర్యం కల్పించాలి



పని ప్రదేశంలో నీటి సౌకర్యం లేదు. దీంతో ఇంటి నుంచే నీటిని తీసుకెళ్తున్నాం. కాని కొద్దిసేపటికే ఎండ తీవ్రతకు వేడవుతు న్నాయి. పని ప్రదేశంలో నీడ కోసం ఎలాం టి ఏర్పాట్లు చేయలేదు. అధికారులు స్పం దించి కనీసం తాగునీటి సౌకర్యం కల్పిం చాలి.

\- బారిక్ రావు, మోవాడ్

రానుపోను రూ.40 అవుతున్నాయి



మా గ్రామం నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉపాధిహామీ పనులు చేస్తున్నాం. రోజుకు రానుపోను రూ.40లు చార్జిలకే అవుతున్నాయి. గతంలో కూలీతో పాటు అదనంగా 20 నుంచి 30 శాతం వేసవి భత్యం చెల్లించేవారు. ఇప్పుడు చెల్లించకపోవడం తో నష్టపోతున్నాం.

\- సాంబయ్య, అప్పపల్లి

మెరుగైన విద్యుత్ అందించడమే లక్ష్యం

- శంకుస్థాపనకు 6న రాష్ట్రమంత్రుల రాక
- ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- కౌటాలలో విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణ స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోనప్ప, అధికారులు

కౌటాల: రాష్ట్రంలోని రైతులు, ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించడమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని సిర్పూర్(టి) ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం మండలంలోని చింతలపటి కోయగూడ గ్రామ సమీపంలో 132/33కేవీ నూతన విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కౌటాల, చిం తలమానెపల్లి, సిర్పూర్(టి), బెజ్జూర్ మండలాల్లోని విద్యుత్ వినియోగదారుల కోసం 132/33 కేవీ నూతన విద్యుత్ సబ్స్టేషన్ నిర్మించనున్నట్లు తెలిపారు. శంకుస్థాపన చేయడానికి జూన్ 6న రాష్ట్ర విద్యుత్శాఖ మంత్రి జగదీశ్రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్రెడ్డి, న్యాయశాఖ మంత్రి ఇంద్రకర ణ్రెడ్డిలు రానున్నట్లు తెలిపారు. నూతన సబ్స్టేషన్ శంకుస్థాపనకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయా లని తెలిపారు. అనంతరం హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. శంకుస్థాపన అనంతరం మంత్రులు మండలంలోని తాటిపల్లి గ్రామంలో మిర్చి పంటను సాగు చేసి అధిక దిగుబడులు సాధించిన రైతులతో మాట్లాడుతారని తెలిపారు. ఆయన వెంట కాగజ్న గర్ డీఎస్పీ కరుణాకర్, తహసీల్దార్ సాయన్న, డీసీఎంఎస్ వైస్చైర్మన్ కుమురం మాంతయ్య, ఎంపీ పీలు బసర్కార్ విశ్వనాథ్, నానయ్య, సీఐ సాదిక్పా షా, ఎంపీడీవో నస్రుల్లాఖాన్, కౌటాల సర్పంచ్ మౌనిశ్, నాయకులు వెంకన్న, మధుకర్, తిరుపతి, సంతోష్, విద్యుత్శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

‘బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి’



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కౌటాల: బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కిషన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు, పార్టీ మం డల ఇన్చార్జి రేవూరి నరసింహరెడ్డి అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని ఆరె సంక్షేమ సంఘం భవనంలో బీజేపీ మండల సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సమా వేశంలో పార్టీ మండల అధ్యక్షుడు నారులే వానుప టేల్, జిల్లా కార్యదర్శి బండి రాజేందర్గౌడ్, మం డల ప్రధాన కార్యదర్శి మృత్యుంజయ్ కవిరాజ్, నాయకులు బిక్కు, మధుకర్, వసంత్రావ్, తిరుప తిరావు, భూమయ్య, నానాజీ, సునీల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం



శిశువును అప్పగిస్తున్న అంబులెన్స్ సిబ్బంది

సిర్పూర్(టి): పురిటినొప్పులతో బాధపడుతున్న మహిళ 108 అంబులెన్స్లోనే ప్రసవించిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని పారిగాం గ్రామానికి చెందిన రాస్పె ల్లి భైరవికి ఇంటివద్ద పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్కు సమాచారం ఇచ్చారు. అం బులెన్స్లో సిర్పూర్(టి) ప్రభుత్వ సామాజిక ఆసుప త్రికి తరలిస్తుండగా గోవింద్పూర్ కాలనీ సమీపం లో పురిటి నొప్పులు అధికమయ్యాయి. దీంతో ఈఎంటీ ఎర్ర అజయ్కుమార్ సిబ్బందితో కలిసి అంబులెన్స్లోనే ప్రసవం చేశారు. అనంతరం సిర్పూర్(టి) ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తర లించారు. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారు. ఈఎంటీ అజయ్, పైలట్ చిరంజీవిలను పలువురు అభినం దించారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

ఆసిఫాబాద్రూరల్: వరి ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం మండ లంలోని అప్పపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేం ద్రం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతు లు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా ల్లోనే అమ్ముకోవాలని, దళారులను నమ్మి మోసపో వద్దన్నారు. అప్పపల్లితో పాటు మోతుగూడ, ఈదు లవాడ, కొమ్ముగూడ, గొల్లగూడ, బూర్గుడ రైతులు కూడా కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్, ఏవో ఖాదర్ హుస్సేన్, సర్పంచ్ బాపురావు, సివిల్ సప్ల య్ అధికారి తారమణి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి భూమిపూజ

ఆసిఫాబాద్రూరల్: మండలంలోని కొటగూడ గ్రామంలో శుక్రవారం జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు వంతెన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందులు తలె త్తకుండా వంతెన నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేస్తామన్నారు. అనంతరం మండలంలోని రౌట సం కేపల్లి గ్రామంలోని ఆదర్శ అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, సర్పంచ్ లక్ష్మి నారాయణ, పూనందాస్, బలరాం నాయక్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

వాంకిడి: రోడ్డు, విద్యుత్ సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ ఖమాన గ్రామాన్ని పర్యటించిన అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పాయ్కి ఎంపీటీసీ హివ్రె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు విన తిపత్రం అందజేశారు. ఎంపీటీసీ ప్రవీణ్ మాట్లా డుతూ వాంకిడి నుంచి ఖమాన గ్రామం వరకు రహ దారి మంజూరై నెలలు గడుస్తున్న కాంట్రాక్టర్ నిర్మా ణ పనులు చేపట్టడం లేదన్నారు. విద్యుత్ సరఫర లోనూ తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వార్డు సభ్యుడు జాడి మనోహర్, పీఏసీఎస్ డైరెక్టర్ గొల్ల, గ్రామస్తులు సం దీప్, బ్రహ్మయ్య, శేఖర్ తదితరులు ఉన్నారు.

నర్సరీని సందర్శించిన విజిలెన్స్ డీఎఫ్వో



నర్సరీని పరిశీలిస్తున్న రాజా శంకర్

రెబ్బెన: మండల కేంద్రంలో అటవీశాఖ నర్సరీని శుక్రవారం విజిలెన్స్ డీఎఫ్వో రాజా శంకర్ సంద ర్శించారు. ఈసందర్భంగా నర్సరీలో పెంచుతున్న మొక్కల సంఖ్య, నర్సరీ లక్ష్యం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అడవిజాతి మొక్కలతో పం డ్ల మొక్కలను పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. ఎం డల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో మొక్కలు చనిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో అప్పల కొండ, సెక్షన్ అధికారి కొమ్మాలు, బీట్ అధికారి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

జీఎం కార్యాలయంలో ఏఐటీయూసీ గేట్ మీటింగ్



మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

రెబ్బెన: గోలేటి టౌన్షిప్లోని జీఎం కార్యాలయం లో శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. సమావేశానికి ఏఐటీయూ సీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ బొగ్గు గని కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందానికి ఏఐటీయూసీ ఎంతో కృషి చేసింద న్నారు. గత వేజ్బోర్డులతో పోల్చితే ఈసారి మెరు గైన ఒప్పందం జరిగిందన్నారు. వేజ్బోర్డులో సభ్య త్వం లేని కొన్ని సంఘాలు వేజ్బోర్డుపై అనవసరం గా విమర్శలకు దిగుతున్నాయని ఆరోపించారు. కార్మికులకు న్యాయం జరిగేలా జాతీయ సంఘాలు కృషి చేశాయని పేర్కొన్నారు. సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ రాజ్కుమార్, గోలేటి బ్రాంచి ఇన్చార్జి చిప్ప నర్సయ్య, బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు జగ్గయ్య, కిరణ్బాబు, చంద్రశేఖర్, ఫిట్ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

తిర్యాణి: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ అధ్యక్షతన పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. మోడీ ప్రభుత్వం 9ఏళ్లు పూర్తి చేసు కున్న సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్ర మాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. జూన్ 21న యోగా దినోత్సవం, లబ్ధిదారుల సమ్మేళనం, ఇంటింటి ప్రచారం వంటి కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు. అసెంబ్లీ కో క న్వీనర్ సారా రమేశ్గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆత్రం గోపాల్, నాయకులు తిరు పతి, సుభాష్, గాయంగి తిరుపతి, కోట్నాక దౌలత్రావు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మృతిపై సంతాపం

కాగజ్నగర్టౌన్: పట్టణంలోని ఈఎస్ఐ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ విజయ్ కుమార్ వరంగల్ జిల్లాలో ప్రమాదవ శాత్తు చెరువులో పడి మృతి చెందగా, శుక్ర వారం స్థానిక ఈఎస్ఐ ఆస్పత్రిలో ఉద్యోగు లు, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమా లలు నివాళులర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఇంటర్ ప్రవేశాల గడువు పెంపు

ఆసిఫాబాద్రూరల్: జిల్లా కేంద్రంలోని తెలం గాణ మోడల్స్కూల్ ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంచినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోని విద్యార్థులు ఈ నెల 30వ తేదీలోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు బెజ్జూర్ యువకుల ఎంపిక



గౌతురి వెంకటేష్



కావుడే విజయ్

బెజ్జూర్: సీఎం కప్ పోటీల్లో భాగంగా నిర్వహి స్తున్న రాష్ట్రస్థాయి పోటీలకు బెజ్జూర్ మండల యువకులు ఎంపికయ్యారు. మండలకేంద్రా నికి చెందిన కావుడె విజయ్, చిన్న సిద్దాపూర్ గ్రామానికి చెందిన గౌతురి వెంకటేష్లు కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారు. పలువురు వీరికి అభినందనలు తెలిపారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

కాగజ్నగర్టౌన్: పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎస్ఎస్సీ, పాలిసెట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన పద్మశాలీ కుల విద్యార్థులను శుక్ర వారం ఘనంగా సన్మానించారు. స్థానిక ఉమామహేశ్వర మార్కండేయ ఆలయ ప్రాంగణంలో పలువురు ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు శాలువాలతో సత్కరించారు. సంఘం బాధ్యులు వెంకటేష్ పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు సన్మానం

ఆసిఫాబాద్అర్బన్: హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు మీర్సాబీర్అలీ, హరున్ లను ముస్లిం వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సత్కరిం చారు. హజ్ యాత్రకు వెళ్లడం ఎంతో పుణ్యమని వారు పేర్కొన్నారు. మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫయాజ్, ఉబేద్ ఇన్ యాహియా, సయ్యద్ అన్సార్, సోజర్, ఇమ్రాన్, ముజాహిద్, అబ్బు, నిసార్, రహమాన్ పాల్గొన్నారు.

బీమా పథకాలపై అవగాహన



కౌటాల: అవగాహన కల్పిస్తున్న బ్యాంకు అధికారులు

కౌటాల: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా పథ కాలను బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసు కోవాలని టీజీబీ మేనేజర్ నరసింహస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉపా ధిహామీ కూలీలకు టీజీబీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రధానమంత్రి జీవన జ్యోతి, సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జన సురక్ష పథ కాలతో ప్రజలకు ఆర్థిక మేలు కలుగుతుందన్నారు. బ్యాంకు సేవలను ఖాతాదారులు వినియోగించు కోవాలని సూచించారు. సర్పంచ్ హొజ్జల మౌనిశ్, ఉప సర్పంచ్ పసునూరి తిరుపతి, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, సిబ్బంది ప్రకాశ్, తిరుపతి, శంకర్, నానాజీ, శ్యామలబాయి, పార్వతి తదితరు లు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ మండలంలో..

ఆసిఫాబాద్రూరల్: రైతులు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా చేసుకుని ధీమాగా ఉండాలని ఎస్బీఐ ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని మోవాడ్, మోతుగూడ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లా డుతూ ప్రధాన మంత్రి జీవన జ్యోతి పథకంలో భాగంగా సంవత్సరానికి రూ.436 చెల్లిస్తే ఎలాంటి మరణం పొందినా కుటుంబ సభ్యులకు రూ.2లక్ష లు బీమా వస్తుందన్నారు. రైతులు బీమాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాం కు సిబ్బంది సందీప్,రాము పాల్గొన్నారు.

వాంకిడిలో..

వాంకిడి: మండలంలోని చిన్న వాంకిడి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా మేనేజర్ విష్ణువర్ధన్ మాట్లా డుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన, ప్రధా నమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో ఐకేపీ సీసీలు భీంరావు, విఠల్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించండి

కెరమెరి: గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహి స్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని కెరమెరి పారిశుధ్య కార్మికులు పంచాయతీ కార్యదర్శి భీమయ్యను కోరారు. శుక్రవారం మం డల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందిం చారు. వారు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రం గా ఉంచడంలో తమ పాత్ర కీలకమన్నారు. ప్రభు త్వం స్పందించి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరిం చాలని, అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం అందించాలని, జీవిత, ప్రమాద బీమా కల్పించాలని కోరారు. కార్మికులు వెంకటేశం, మహేందర్, నరేశ్, సంతోష్, చల్లేశ్, స్వామి, నగేశ్, శ్రీనివాస్, గోపినాథ్, వెంకట్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

రెబ్బెన: గ్రామ పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు దశలవారి ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా శుక్ర వారం పలు గ్రామపంచాయతీల్లో కార్మికులు ఆయా పంచాయతీల సర్పంచులకు వినతిపత్రాలు అందజే శారు. జేఏసీ నాయకులు శంకర్, దాదాజీ, లక్ష్మి బాలయ్య, బుచ్చయ్య, రాములు, రాజేశ్వరి, శోభ పాల్గొన్నారు.

శంకర్ కుటుంబాన్ని ఆదుకుంటాం



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

బెజ్జూర్: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సూర్ల శంకర్ అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం సిర్పూర్(టి) ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ సూర్ల శం కర్ ఎన్నికల సమయంలో తన గెలుపు కోసం ఎంతో కృషి చేశారని, ఆయన కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. వారం రోజుల్లో సూర్ల శంకర్ ఇద్దరు కుమార్తెలకు ఒక్కొ క్కరి పేరిట రూ. లక్ష చొప్పున బ్యాంకులో డిపాజిట్ చేస్తానన్నారు. శంకర్ భార్యకు ఔట్సోర్సింగ్ ఉద్యో గంతో పాటు దళిత బంధు పథకాన్ని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీఎం ఎస్ వైస్చైర్మన్ కొమురం మాంతయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు బషరత్ ఖాన్, పార్టీ అధ్యక్షుడు సకారాం, సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ ఇస్తారి, బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, ఎంపీటీసీ లంగరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ రాజే ష్, నాయకులు దేవాజీ, జావిద్, రాజారాం, వెంకటే ష్, మల్లేష్, సామల రాజన్న, వినోద్, పురుషోత్తం, షౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.